పాత నాగారంను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా..

నాగారం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 19 : పాత నాగారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఓల్డ్ విలేజ్‌లో రూ. 10 లక్షలతో బీటీ రోడ్డు, 5వ వార్డు వెంకట్‌రెడ్డి కాలనీలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులకు చైర్మన్ శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఓల్డ్ విలేజ్‌లో ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, కౌన్సిలర్ లావణ్య, హరిబాబు, నాయకుడు శ్రీనివాస్, ప్రజలు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి : కమిషనర్

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న నాగారం మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌కుమార్

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 19 : మున్సిపాలిటీలోని అన్ని ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ రాజేందర్‌కుమార్ సిబ్బందికి, ప్రజలకు సూచించారు. సోమవారం నాగారం మున్సిపాలిటీలో జరుగుతున్న పారిశుధ్య పనులను, పార్కులు, నర్సీలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వేసవిని దృష్ట్యా పార్కులు, నర్సరీలలో మొక్కలకు నీరు పోయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, అధికారులు రాంరెడ్డి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

రా చెరువు నాలా ఆక్రమణలను అడ్డుకోండి...

బోడుప్పల్ కమిషనర్, మేయర్‌కు వినతిపత్రం అందిస్తున్న కాలనీవాసులు

బోడుప్పల్, ఫిబ్రవరి 19 : బోడుప్పల్ పరిధిలోని రా చెరువు నాలా ఆక్రమణను అడ్డుకోవాలని 23వ డివిజన్ కాలనీవాసులు సురెందర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి మేయర్ బుచ్చిరెడ్డి, కమిషనర్ రామలింగంకు సోమవారం వినతిపత్రం అందజేశారు. కట్టమైసమ్మ వైన్స్ వెనుక సాయిదుర్గా కాలనీ సమీపంలో నాలా ఆక్రమణకు గురవుతుందని, బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నాలాకు ఇరువైపులా ఉన్న 40ఫీట్ల రోడ్డును గుర్తించి ఆందుబాటులోకి తీసుకురావాని వారు కోరారు.

బోడుప్పల్ 15వ డివిజన్ పరిధిలోని పలు కాలనీలో మౌలికవసతులు కల్పించి, సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ 15 డివిజన్ ఇనచార్జి సిగురు రేణుకారవికుమార్, కాలనీవాసులు సోమవారం కమిషనర్ రామలింగానికి వినతిపత్రం అందజేశారు.

బాడీ బిల్డింగ్‌లో యువకులను ప్రోత్సహిస్తాం..

మల్కాజిగిరి, ఫిబ్రవరి 19: బాడీ బిల్డింగ్‌లో యువకులను ప్రోత్సహిస్తామని తెలంగాణ బాడీ బిల్డింగ్, ఫిట్‌నెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాలకృష్ణ నాయుడు అన్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని రైల్వే కాలనీలోని నాయుడు హౌజ్‌లో బాడీ బిల్డింగ్, ఫిట్‌నెస్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడుగా జేఎస్ గోపాలకృష్ణ నాయుడు, ఉపాధ్యక్షులుగా గౌడెందర్, బీ సుదీరామ్, ఏకే మధు, సూరజ్‌సింగ్, ప్రధాన కార్యదర్శిగా ఎస్ శమ్‌షేర్‌సింగ్, కోశాధికారిగా జే గంగాధర్, సంయుక్త కార్యదర్శులుగా శంకర్ రెడ్డి, జీవీ అభిషేక్, ప్రసాద్ కొండ, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎం సురేశ్, రహీం ఖాన్,ముఖేశ్, కమిటీ సభ్యులుగా ఎం అర్జున్ రాజ్, సురేందర్ ఎన్నికయ్యారు.

శాస్త్రవేత్త కోపర్నికస్ జయంతి

చర్లపల్లి, ఫిబ్రవరి 19 : ప్రముఖ శాస్త్రవేత్త నికోలస్ కోపర్నికస్ జయంతి వేడుకలను సోమవారం పెద్ద చర్లపల్లి జడ్పీఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శాస్త్రవేత్త నికోలస్ కోపర్నికస్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, ప్రజా తంత్ర ఉద్యమ నాయకుడు ప్రసాద్ బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శాస్త్రీయ దృక్పథం ఆవశ్యకతపై సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కేంద్రం స్ఫూర్తి గ్రూప్ సభ్యులు యాదగిరిరావు, కర్రె మల్లేశం, రాజమల్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెత్తను తొలగించాలని డీసీకి వినతి

రామంతాపూర్,ఫిబ్రవరి 19 : రామంతాపూర్ డివిజన్ బీరప్పగడ్డ దేవాలయం వెనుక వేస్తున్న చెత్తను తొలగించాలని కోరు తూ వెంకటసాయి నగర్ కాలనీవాసులు సోమవారం ఉప్పల్ డీసీ ఆంజనేయులుకు వినతి పత్రం సమర్పించారు. చెత్తతోపాటు జంతువుల కళేబరాలను వేస్తుండటంతో తాము ఇబ్బందులు పడుతున్నామన్నారు. కార్యక్రమంలో విజయేందర్‌రెడ్డి, గోవింద్, అశోక్,శీను, మహేశ్, నవీన్, శంకర్, ఐలేశ్‌యాదవ్, సునీల్, అనిల్ పాల్గొన్నారు.

బాసరలో ప్రత్యేక పూజలు

మల్కాజిగిరి, ఫిబ్రవరి 19: వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో సోమవారం బాసర క్షేత్రములోని శ్రీజ్ఞాన సరస్వతి దేవాలయ వద్ద శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమంలో సరస్వతి స్థూప, కోటి పార్థివ లింగ స్థూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశ్రమ వ్యవస్థాపకులు శివశ్రీ నిర్మల సంధ్య, అంభికానాథశర్మ, మ్యూజిక్ అకాడమీ అధినేత డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ పాట్వర్ధన్ పాల్గొన్నారు.

'పల్స్ పోలియో'ను విజయవంతం చేయాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- మార్చి 3 నుంచి 6 వరకు పల్స్ పోలియో చుక్కలు

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

మేడ్చల్, ఫిబ్రవరి 19(నమస్తే తెలంగాణ): పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశపు హాల్‌లో ఏర్పాటు చేసిన జిల్లా టాస్క్‌ఫోర్స్ సమన్వయ సమావేశంలో కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ.. మార్చి 3 నుంచి 6 వరకు 0-5 ఏండ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలన్నారు. 3న బూత్ స్థాయిలో, 4 నుంచి 6 వరకు ఇంటింటికీ వెళ్లి ఆశ వర్కర్లు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. హై రిస్క్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు.

పోలియో చుక్కలు వేసేందుకు విస్తృత ప్రచారం చేయాలన్నారు. విద్యాశాఖ అధికారులు విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు ర్యాలీలు నిర్వహించాలని ఆదేశించారు. జీహెంచ్ఎంసీ పరిధిలోని మున్సిపల్ కమిషనర్ల సహాయం తీసుకోవాలన్నారు. మసీదు, దేవాలయాలు, సినిమా థియేటర్లు, రైల్వేస్టేషన్లలో పోలియో చుక్కల గురించి అనౌన్స్ చేయాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి రఘునాథస్వామి, అధికారులు సరస్వతి, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

కార్పొరేట్ ప్రపంచంలో ఎమర్జింగ్ టూల్స్ పాత్ర కీలకం

మేడ్చల్, ఫిబ్రవరి 19 : ఎమర్జింగ్ టూల్స్ కార్పొరేట్ ప్రపంచంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి జక్కుల త్రిశూల్‌రెడ్డి అన్నారు. 'ఆన్ ఎమర్జింగ్ టూల్స్ అండ్ టెక్నిక్స్ ఇన్ క్లౌడ్ కంప్యూటింగ్ అండ్ డేటా సైన్స్' అంశంపై కంప్యూటర్స్ సైన్స్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ సహకారంతో ఆన్‌లైన్‌లో వారం రోజుల వర్క్‌షాప్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కార్పొరేట్ ప్రపంచంలో ఎమర్జింగ్ టూల్స్ ముఖ్య పాత్రను పోషిస్తుండగా, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్ పాత్ర కీలకమన్నారు. ఎమర్జింగ్ టూల్స్ సాఫ్ట్‌వేర్ రంగంలోనే కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధికి ఉపయోగపడుతున్నాయన్నారు. అధ్యాపకులు ఈ శిక్షణను వినియోగించుకొని, బోధనా నైపుణ్యాలను వృద్ధి చేసుకోవాలని సూచించారు. వర్క్‌షాప్‌లో చీఫ్ ప్యాట్రన్ డీన్ డాక్టర్ బి.రామసుబ్బారెడ్డి, ప్యాట్రన్ సీఎస్ఈ హెచ్‌వోడీ ఏవీఎల్ఎన్ సుజిత్, ప్రిన్సిపాల్ లోకనాథం, ఆర్‌పీలు దివ్య, నాగేశ్వర్‌రావు, కన్వీనర్లు పల్లెల దిలీప్ కుమార్‌రెడ్డి, నిడమానూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి 16 రాష్ట్రాల నుంచి 927 మంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మించాలని వినతి

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 19 : ఘట్‌కేసర్ వంతెన నిర్మాణ పనులు కొనసాగుతున్న కారణంగా వాహనదారులు సమీపంలోని కాలనీల నుంచి వెళ్తున్నారని, దాంతో మట్టిరోడ్డు గుంతలమయంగా మారిందని రోడ్డు నిర్మించాలని కౌన్సిలర్లు మల్లేశ్, రవీందర్ ఘట్‌కేసర్ చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్, కమిషనర్ ఎండి సాబేర్ అలీకు సోమవారం వినతిపత్రం అందజేశారు.ప్రస్తుతం వంతెన నిర్మాణ పనులు జరుగుతుండంతో అన్ని రకాల వాహనాలు నారాయణ గార్డెన్ నుంచి ఏదులాబాద్ రోడ్డుకు వెళుతున్నాయి. దీంతో మట్టి రోడ్డు గుంతల మయంగా మారి దుమ్ము వ్యాపిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని పేర్కొన్నారు. సీసీ రోడ్డు వేయించాలని కోరారు.

రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

ఆర్కేపురం, ఫిబ్రవరి 19 : పేదల ఆకలి తీర్చేందుకు రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ముందంజలో ఉంటుందని రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ చైర్మన్ పెద్ది శంకర్ అన్నారు. రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాంధీ ఆసుపత్రి రోగులకు సహాయకులుగా వచ్చే వారికి సోమవారం అన్నదానం చేశారు. ఎవరైనా పుట్టినరోజు వేడుకలతో పాటు ఇతర శుభకార్యాలు చేసుకోవాలంటే రెడీ టూ సర్వ్ ఫౌండేషన్‌ను 97012955 27కు సంప్రదించాలని కోరారు. లోరా, రాజ్, ప్రకాశ్‌యాదవ్,చందు(ప్రవీణ్ పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకానికి.. ఉద్యానవనశాఖ ప్రణాళిక

మేడ్చల్, ఫిబ్రవరి 19(నమస్తే తెలంగాణ): ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల పెంపకానికి ఉద్యానవనశాఖ ప్రణాళిక సిద్ధం చేసింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో వెయ్యి ఎకరాల్లో పండ్ల తోటలు సాగు చేసేందుకు ఉత్సాహం ఉన్న రైతుల వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఉపాధి హామీ పథకం,ఉద్యానవనశాఖ ద్వారా పండ్ల తోటలు సాగుచేసి రైతులు ఆర్థికాభివృద్ధి సాధించేలా ఈ పథకం ఉపయోగపడుతోంది. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులకు అవకాశం కల్పించారు.

పండ్ల తోటల పెంపకంలో మామిడి, జామ, నిమ్మ, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, మునగ, సీతాఫల్, కొబ్బరి తోటలను పెట్టుకోవచ్చు. దీనికి కావాల్సిన సబ్సిడి మొక్కలు,డ్రిప్ పరికరాలపై ప్రభుత్వం సబ్సిడిని అందిస్తున్నది. అంతేకాకుండా పండ్ల తోటలు సాగు చేయలేని రైతుల సౌకర్యం కోసం గట్లపై సీతాఫలం, కొబ్బరి, నేరేడు, చింత మొక్కలను నాటుకోవచ్చు. ఇందుకు రైతులకు మొక్కకు ఏడాదికి రూ.50.. ఎరువులకు, మొక్కల సంరక్షణకు రూ. 10 మూడేండ్ల పాటు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే రైతుల వద్ద నుంచి దరఖాస్తుల స్వీకరణను పూర్తి చేశారు.

ట్యాంకుల నిర్మాణాలకు సబ్సిడీలు..

నీటి నిల్వల ట్యాంకుల నిర్మాణాలకు సబ్సిడీలను ఉద్యానవన శాఖ అందజేయనున్నది. ఎండ కాలంలో పంటలు ఎండిపోకుండా నీటి నిల్వల ట్యాంకులు రైతులకు ఉపయోగపడనున్నాయి.

జిల్లాలో వెయ్యి యూనిట్లు నీటి నిల్వల ట్యాంకుల నిర్మాణాలకు సబ్సిడీలను అందించేందుకు ప్రణాళికను సిద్ధం చేసింది. ట్యాంకులు నిర్మించుకున్న తర్వాత ఉద్యానవన శాఖ పరిశీలించి.. సబ్సిడీ నిధులు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఇప్పటికే అనేక మంది రైతులు నీటి నిల్వల ట్యాంకులను నిర్మించుకునేందుకు దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులకు ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు.

కీసర ఆర్డీవోగా వెంకట ఉపేందర్‌రెడ్డి

కీసర, ఫిబ్రవరి 19; కీసర డివిజనల్ ఆర్డీఓగా వెంకటఉపేందర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. రాజేంద్రనగర్ ఆర్డీవోగా పనిచేస్తున్న వెంకటఉపేందర్‌రెడ్డిని ప్రభు త్వం కీసర ఆర్డీవోగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్డీవోను సిబ్బంది శాలువాతో సత్కరించారు.

కీసరగుట్టలో పూజలు..

కీసరగుట్టలో ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఆర్డీవోకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు ఆర్డీఓకు ఆశీర్వచనం చేశారు.

కీసరగుట్టలో స్వామివారికి ప్రత్యేక పూజలు

కీసర, ఫిబ్రవరి 19 : కీసరగుట్ట భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవా రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం శివుడికి ఇష్టమైన రోజు కావడంతో శివభక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు గర్భాలయంలో స్వామివారికి తేనే, ఆవుపాలు, పంచామృతంతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ తెలిపారు.

'చెత్తను తొలగించి ప్రజారోగ్యాన్ని కాపాడండి'

మల్కాజిగిరి, ఫిబ్రవరి 19: చెత్తను తొలగించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని పలువురు అధికారులను కోరుతున్నారు. మల్కాజిగిరి సర్కిల్ మిర్జాల గూడ వెంకటేశ్వర అపార్టుమెంట్ రోడ్డులో స్థానికులు చెత్తను వేస్తుండటంతో డంప్ యార్డును తలపిస్తున్నది. సర్కిల్ పారిశుధ్య సిబ్బంది ఆ చెత్తను తొలగించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చెత్త కుండి దగ్గరలో బెతేల్ ప్రేయర్ హౌజ్ ఉండడంతో పాటు మసీదుకు వచ్చే వారికి ఇబ్బందులు తప్పడంలేదు.

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 19 : ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజలకు నుండి వినతులను స్వీకరించారు. 184 ఆర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డీఆర్ఓ హరిప్రియ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల ఫిర్యాదులను పరిష్కరిస్తాం..: డీసీ

మల్కాజిగిరి, ఫిబ్రవరి 19: ప్రజల ఫిర్యాదులను పరిష్కరిస్తామని మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్, మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి పలు ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని డీసీ తెలిపారు. కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీ రాజు, సురేందర్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సురేశ్, రహమాన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మేడ్చల్, ఫిబ్రవరి 19 : మండలంలోని ఘనపూర్, ఘనపూర్ తండా, రాజబొల్లారం ఎస్సీ కాలనీ, ఘనపూర్ వ్యవసాయ కనెక్షన్లకు సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పట్టణ ఏఈ శశిధర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. చెట్ల కొమ్మలను తొలగించనున్న కారణంగా ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

- పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్,ఫిబ్రవరి 19 : మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు సోమవారం రామంతాపూర్ శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. టీవీ స్టేషన్ వద్ద శివాజీ విగ్రహానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఛత్రపతి మహారాజ్ జయంతిని రామంతాపూర్‌లో ప్రతి ఏటా జరుపుకోవడం అభినీందనీయమన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిండేరు హనుమంతారావు, కార్పొరేటర్లు బన్నాల గీతాప్రవీణ్, పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాసు, శాంతిసాయిజెన్ శేఖర్, జ్యోత్స్నానాగేశ్వర్‌రావు, మాజీ కైన్సిలర్లు గోవర్ధన్‌నాయక్, కైలాస్‌పతిగౌడ్, యాదగిరి, నాయకులు డాక్టర్ బీవీ చారి, సోమిరెడ్డి, శ్రీనివాస్, నగేశ్‌గుప్తా, చాంద్‌పాష, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు.. శివాజీ

మల్కాజిగిరి : ఛత్రపతి శివాజీ మహారాజ్ చిరస్మరణీయుడని పలువురు నాయకులు పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా సోమవారం వెంకటాపురం డివిజన్ ఇందిరానగర్‌లో శివాజీ సేవా సమితి ఆధ్వర్యంలో పలువురు నాయకులు శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అనిల్‌కిశోర్, సంపత్, అశోక్,వీఎన్ రాజు, గోపాల్, లక్ష్మణ్, శివరాం, రవినాయక్, పుణ్యానాయక్, యుంగధర్, ముత్యాలు, షరీఫ్, మురళీ, సుభాశ్ పాల్గొన్నారు.

ఎన్ఎఫ్‌సీ నగర్‌లో...

ఘట్‌కేసర్ : మున్సిపాలిటీలోని ఎన్ఎఫ్‌సీ నగర్‌లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు మైపాల్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, వీరేశం, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

మునీరాబాద్‌లో..

మేడ్చల్ రూరల్: ఛత్రపతి శివాజీ జయంతిని సోమవారం మేడ్చల్ మండలం మునీరాబాద్‌లో ఘనంగా జరుపుకున్నారు. శివాజీ విగ్రహానికి బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, తదితరులు

వెంకటాపురం డివిజన్ ఇందిరానగర్‌లో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీ నగర్‌లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి

మునీరాబాద్‌లో శివాజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు విక్రంరెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి తదితరులు

మల్లన్న ఆలయ గోపుర నిర్మాణానికి పూజలు

మల్లన్న ఆలయ గోపుర నిర్మాణ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, బండారి లక్ష్మారెడ్డి, తదితరులు

మల్లాపూర్, ఫిబ్రవరి 19 : మల్లాపూర్‌లోని మల్లన్న దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఆలయ గోపుర నిర్మాణానికి సంబంధించి సోమవారం పూజా కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు చామకూర భద్రారెడ్డి, జంగయ్యయాదవ్, అల్లాడి కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలోచనతో యువత ముందుకెళ్లాలి..

అనురాగ్ యూనివర్సిటీ సదస్సులో పాల్గొన్న సైకాలజిస్టులు, అధ్యాపకులు, విద్యార్థులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 19: తొందరపాటును పక్కన పెట్టి ఆలోచనతో యువత ముందుకెళ్లాలని సెంట్రల్ యూనివర్సిటీ సైకాలజీ ప్రొఫెసర్ పద్మజ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాయం లో ఆదివారం రాత్రి సైకాలజిస్టుల సంఘం, ఏపీఏ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో వెల్నెస్‌పై సదస్సు నిర్వహించారు. పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు ఉద్వేగాలను ఎలా అర్థం చేసుకోవాలి.. ఎలా అదుపులో పెట్టుకోవాలనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సైకాలజిస్టులు డాక్టర్ వీరేందర్, విశేష్, డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రావు, భరత్‌కృష్ణ, గోపాలకృష్ణారెడ్డి మాట్లాడారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన ఉచిత జూట్ శిక్షణ తరగతులు

సైదాబాద్, ఫిబ్రవరి 19 : కరుణశ్రీ సేవా సమితి ఆధ్వర్యంలో కృష్ణానగర్‌లోని కారుణ్య సింధు ఆశ్రమంలో మహిళలకు నిర్వహించిన ఉచిత జూట్ శిక్షణ తరగతులు సోమవారంతో ముగిశాయి. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా భాగ్యనగర్ బ్యాంకర్స్ గ్రూప్ చీఫ్ కో ఆర్డినేటర్ ఆర్. లక్ష్మణ్‌రావు హాజరయ్యారు.

ఆధ్యాత్మిక చింతనతో ఆరోగ్యకర సమాజం

- శివాలయ నిర్మాణానికి భూమిపూజ
- పాల్గొన్న మేయర్లు జక్క వెంకట్‌రెడ్డి, సామల బుచ్చిరెడ్డి

కేశవనగర్ శివాలయ భూమిపూజలో పాల్గొన్న బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్ల మేయర్లు సామల బుచ్చిరెడ్డి, జక్క వెంకట్‌రెడ్డి, తదితరులు

బోడుప్పల్, ఫిబ్రవరి19 : ఆధ్యాత్మిక చింతనతో ఆరోగ్యకర సమాజం ఏర్పరడుతుందని, ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్ల మేయర్లు సామల బుచ్చిరెడ్డి, జక్క వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం బోడుప్పల్ పరిధి కేశవనగర్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న శివాలయ నిర్మాణానికి భూమి పూజకు మేయర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చెల్ జిల్లా ఇన్‌చార్జి తొటకూర వజ్రేశ్‌యాదవ్, కార్పొరేటర్లు లతారాంచంద్రారెడ్డి, పద్మారెడ్డి, వెంకటేశ్‌గౌడ్ బచ్చరాజు, కిరణ్‌కుమార్‌రెడ్డి,సుమన్‌నాయక్, జంగయ్యయాదవ్, వెంకటేశ్‌యాదవ్, కోఆప్షన్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, నగర పెద్దలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

రోడ్డును విస్తరించాలని గ్రేటర్ కమిషనర్‌కు వినతి

ఉప్పల్, ఫిబ్రవరి 19 : హబ్సిగూడ చౌరస్తా ప్రాంతంలో రోడ్డు ఇరుకుగా మారిందని, విస్తరణ చేపట్టాలని నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. ఈమేరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్